

ఎమ్మెల్యే గండ్రకు బీ ఫామ్ ఇస్తున్న సీఎం కేసీఆర్

## బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ ఫామ్‌లు

**గండ్ర వెంకటరమణారెడ్డి, పుట్ట మధుకు ఇచ్చిన సీఎం కేసీఆర్**

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 16(నమస్తే తెలంగాణ) / మహదేవపూర్ (కాటారం) : భూపాలపల్లి, మంథని అసెంబ్లీ నియోజకవర్గాల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. భూపాలపల్లి నుంచి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మంథని నుంచి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకు అవకాశం ఇచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే గండ్ర, పుట్ట మధుకు బీ ఫామ్‌లు అందజేశారు.



సీఎం కేసీఆర్ నుంచి బీ ఫామ్ తీసుకుంటున్న పుట్ట మధు

## బ్రహ్మచారిణి అలంకరణలో అమ్మవార్లు

కాళేశ్వరం, అక్టోబర్ 16 : కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయం శుభానంద( పార్వతి), మహా సరస్వతి ఆలయంలో సోమవారం అమ్మవార్లు బ్రహ్మచారిణి మాతగా దర్శనమిచ్చారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పార్వతి, సరస్వతి అమ్మవార్లను బ్రహ్మచారిణిగా అలంకరించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నేడు చంద్ర ఘంటా అలంకారం చేయనున్నట్లు అర్చకుడు కృష్ణమూర్తి శర్మ తెలిపారు.



బ్రహ్మచారిణి అలంకరణలో సరస్వతి అమ్మవారు

# బిల్ట్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు కృషి

- పునఃప్రారంభిస్తామని కేటీఆర్ హామీ
- దేశానికి ఆదర్శం బీఆర్ఎస్ మేనిఫెస్టో
- బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు పక్కన సాంబారి సమ్మారావు, మెట్టు శ్రీనివాస్, గోవింద్‌నాయక్ తదితరులు

ములుగు, అక్టోబర్16 (నమస్తే తెలంగాణ) : మంగపేట మండలం కమలాపురం గ్రామంలోని ఏపీ రేయాన్స్(బిల్ట్) ఫ్యాక్టరీని పునఃప్రారంభించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఎన్నికల అనంతరం యాజమాన్యంతో కలిసి ఫ్యాక్టరీని తెరిపిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర రోడ్డు భవనాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావుతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. యువత ఉద్యోగ, ఉపాధి పొందే అవకాశం ఉన్న బిల్ట్ ఫ్యాక్టరీని తెరిపించేందుకు మంత్రి కేటీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా మరో ఐటీసీ ప్రైవేట్ యాజమాన్యంతో సంప్రదింపులు జరిగినట్లు చెప్పారు. ఇందుకోసం అనుమతులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ సందర్భంగా కొంత ఆలస్యం అయినప్పటికీ ఎన్నికల అనంతరం ఫ్యాక్టరీ కచ్చితంగా ప్రారంభమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఆదివారం విడుదల చేసిన బీఆర్ఎస్ మేనిఫెస్టోకు ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తున్నదన్నారు. గత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ కొత్త వాటిని ప్రవేశపెడుతూ విడుతల వారీగా పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. కార్యకర్తలు మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి గెలుపునకు కృషిచేయాలని కోరారు.

**బీఆర్ఎస్ పథకాలను కాపీ కొట్టిన కాంగ్రెస్**

**– రోడ్లు భవనాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్**

దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ పథకాలను కాంగ్రెస్ కాపీ కొట్టి అమలుకు సాధ్యంకాని పథకాలను ప్రకటించిందని వీటన్నింటిని ములుగు నియోజకవర్గ ఓటర్లు గ్రహించాలని రాష్ట్ర రోడ్డు భవనాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు. సోషల్ మీడియాలోనే ఎమ్మెల్యేగా కనిపిస్తున్న సీతక్క ములుగు నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేయలేదన్నారు. రాజకీయాలకు అతీతంగా ములుగు నియోజకవర్గాన్ని సీఎం కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అందులోభాగంగా ములుగు జిల్లాలో 47 గూడేలు, తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**నాగజ్యోతిని ఆశీర్వదించాలి**

**– జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని ములుగు నియోజకవర్గ ఓటర్లు ఆశీర్వదించాలని జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ములుగు నియోజకవర్గాన్ని జిల్లాగా చేసి అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. సొంత ఇల్లు కూడా లేని నాగజ్యోతిని పేదింటి ఆడబిడ్డగా భావించి కారు గుర్తుకు ఓటు వేసి ఆమెను నిండు మనసుతో అసెంబ్లీకి పంపించాలని సూచించారు. అనంతరం ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు వీర్ల వెంకన్న మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులకు బీఆర్ఎస్‌లోనే న్యాయం దక్కుతుందన్నారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలను చూసి తాను టీడీపీ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేసి మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. మత్స్యకారులతోపాటు ఇతర వర్గాలను కలుపుకొని నాగజ్యోతి గెలుపునకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, మాజీ ఎంపీపీలు మస్రగాని వినయ్‌కుమార్, డోలి రమేశ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోరిక విజయ్‌రాంనాయక్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, మల్క రమేశ్, సత్యనారాయణరావు, మేర్గు సంతోష్, గజ్జి నగేశ్, కొగిల మహేశ్, అంకూస్, రాజాహుస్సేన్ పాల్గొన్నారు.



కమలాపురంలో బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతికి స్వాగతం పలుకుతున్న మహిళలు

## బీఆర్ఎస్ మేనిఫెస్టో పేదలకు వరం

- కమలాపురంను మరింత అభివృద్ధి చేస్తా
- ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి
- ఇంటింటా ఎన్నికల ప్రచారం

మంగపేట, అక్టోబర్ 16 : సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మేనిఫెస్టో పేదలకు వరమని ములుగు జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని కమలాపురంలో సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమానికి నాగజ్యోతి రాగా ఆమెకు మహిళలు బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్‌చార్జిలు పచ్చా శేషగిరిరావు, తుక్కాని శ్రీనివాస్, కూర్చన్ అలీ బృందంతో కలిసి ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపిస్తే మేనిఫెస్టోలో పేర్కొన్న సంక్షేమాలన్నీ అమలవుతాయన్నారు. పేదింటి గిరిజన కుటుంబానికి చెందిన తనను ఆడబిడ్డలా ఆదరించాలన్నారు. పేదల కష్టాలు చూసిన వ్యక్తినని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే కమలాపురాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఆపదలో అండగా ఉంటానని భరోసా కల్పించారు. ప్రచారంలో మండల ఇన్‌చార్జి తుమ్మ మల్లారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు, రైతు బంధు సమితి జిల్లా సభ్యురాలు లలితమ్మ, మండల మహిళా అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, చిట్టిమల్ల సమ్మయ్య, చల్లగురుగుల తిరుపతి, రాజేశ్, నాగేందర్, వస్రాంనాయక్, చంద్రం, బాలకృష్ణ, పార్వతి, అనురాధ, ఈదునూరి రవీందర్, సమ్మయ్య, సంజీవులు, కోడం సత్యనారాయణ, నాగేశ్వర్‌రావు, రాము, మల్లేశ్, వెంకట్‌రెడ్డి, చందర్‌రావు, శోభన్, సత్యం, శ్రీను, లక్ష్మి, భాగ్యం, తిరుపతమ్మ, సాంబయ్య, విష్ణు, కిశోర్, బొడ ప్రసాద్, వెంకటేశ్, ధర్మ, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి చేరిన దన్వాడ మాజీ సర్పంచ్

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు**

మహదేవపూర్, (కాటారం) అక్టోబర్ 16 : బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతున్నది. తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌బాబు స్వగ్రామమైన కాటారం మండలం దన్వాడ మాజీ సర్పంచ్ తోటర్ల వెంకటరమణ సోమవారం మంథనిలోని రాజగృహంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనతో పాటు పార్టీలో చేరిన పలువురికి మధు గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు.



వెంకటరమణను పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధు

## విధి నిర్వహణలో అధ్యయనం దోహదపడుతుంది

**భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా**

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 16 : గ్రామీణ ఆర్థిక, సామాజిక స్థితి గతులపై అధ్యయనం చేయడం భవిష్యత్తులో విధి నిర్వహణకు ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సెంట్రల్ సెక్రటేరియేట్‌లో కొత్తగా నియామకమై పని చేస్తున్న 25 మంది అసిస్టెంట్ ఆఫీసర్లు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో రెండు వారాల శిక్షణలో భాగంగా జిల్లాలోని గంగారం, గొర్లవేడు, మేడిపల్లి, చెల్పూర్, కొడవటంచ గ్రామాల్లో ఐదు టీంలుగా ఏర్పడి అక్టోబర్ 16 నుంచి 20వ తేదీ వరకు ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులపై అధ్యయనం చేయనున్నారు. సోమవారం కలెక్టర్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజర్ కుమారస్వామి, డీపీవో ఆశాలత పాల్గొన్నారు.